క్లుప్తంగా

వైద్యులకు సన్మానం



వైద్యులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ నిర్వాహకులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ డేను పురస్కరించుకొని పట్టణానికి చెందిన పిల్లల వైద్యుడు ఎస్‌కే మౌలాలీ, దంత వైద్యులు రామ్‌హరీష్, పెద్దిరాజులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నిర్వాహకులు దారా కృష్ణారావు, దొడ్డా కృష్ణయ్య, మందపాటి ప్రభాకర్ రెడ్డి, కొత్తూరు సత్యనారాయణ, జగన్మోహన్ రావు, గంగ్ర సోమిరెడ్డి, జంగా సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారికి కడువాలు కప్పిన దృశ్యం

ఎర్రుపాలెం: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు సమక్షంలో పలువురు కుటుంబాలు చేరాయి. పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, నాయకులు కొండెపాటి సాంబశివరావు, శీలం నరేందర్‌రెడ్డి, సగ్గుర్తి కిశోర్, శీలం కృష్ణారెడ్డి, కత్తి రవి, బొగ్గుల కృష్ణారెడ్డి, తుపాకుల మంగమ్మ, శీలం గోపాలరెడ్డి, యన్నం సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

ఐటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రశేఖర్



నియామకపత్రం అందుకుంటున్న చంద్రశేఖర్

సత్తుపల్లిరూరల్: టీడీపీ అనుబంధ ఐ టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సత్తుపల్లికి చెందిన రాచర్ల చంద్రశేఖర్ ఇటీవల నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు హైదరాబాద్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామకపత్రం అందించడంతో పాటు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'బ్రాహ్మణ గర్జన'ను విజయవంతం చేయండి



బ్రాహ్మణ గర్జన పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు

సత్తుపల్లి: ఈ నెల 9న హైద్రాబాద్‌లో జరిగే బ్రాహ్మణ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కొడిమెల అప్పారావు పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లిలో బ్రాహ్మణ గర్జన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు మహాంకాళి శర్మ, ఊట్కూరి వినోదరావు, సోమరాజు శివరామ ప్రసాద్, తేరాల వాణి, మాదిరాజు పుల్లారావు, అయ్యదేవర శేషగిరిరావు, కృష్ణమోహన్, శ్రీనివాసరావు, బంగారావుశర్మ, లక్ష్మణ్‌రావు, మల్లికార్జున్‌రావు, వేణు పాల్గొన్నారు.

కమలాపురంలో ఆషాఢ బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

కారేపల్లి: మండలంలోని కొత్త కమలాపురం గ్రామంలో గ్రామ ప్రజలు ఆదివారం ఆషాఢం బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తినపెట్టుకొని గ్రామంలో ప్రదర్శనగా వచ్చి, ఎర్రమారెమ్మ తల్లి దేవాలయంలో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఏం కొనేట్టులేదు..!

- పెరిగిన కూరగాయల ధరలు
- బెంబేలెత్తుతున్న వినియోగదారులు



కల్లూరులోని కూరగాయల దుకాణం

కల్లూరు రూరల్: కూరగాయల ధరలు ఈ నెల రోజుల్లోనే విపరీతంగా పెరిగిపోయాయి. ఖరీదైన యాటమాంసం, చికెన్, చేపలు కొనుగోలు చేసి తినలేని నిరుపేదలు కూరగాయాలు వినియోగిస్తుంటారు. నిత్యం కూరగాయాలు ఆహారంగా తీసుకుంటారు. అయితే గత కొన్ని రోజుల నుంచి కూరగాయల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. నిత్యం వివిధ కూరల్లో వినియోగించే టమాట కేజీ రూ.100లకు విక్రయిస్తున్నారు. రూ.40లు ఉన్న టమాటా రూ.100లకు పెరగటంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. చాలా రకాలైన కూరగాయలు 100 శాతం మేరకు పెరిగాయి. వర్షాకాలం సీజన్ ప్రారంభంలోనే కూరగాయల ధరలు ఈ విధంగా ఎందుకు పెరిగాయో అర్థంకాని పరిస్థితి. పచ్చిమిర్చి గతంలో రూ.40లు ఉండగా ప్రస్తుతం రూ.150లకు చేరింది. చామదుంప రూ.60లు, క్యారెట్ రూ.75లు విక్రయిస్తున్నారు. కేజీ రూ.2లు ఉన్న దోసకాయ రూ.40లు, గోరు చిక్కుడు కాయలు రూ.30లు నుంచి రూ.60లు, వంకాయలు రూ.50లు, దొండకాయ రూ.50లు, క్యాబేజీ రూ.50లు, బెండకాయ రూ.50లు, బీరకాయ రూ.65లు, ఆలుగడ్డ మాత్రం కేవలం రూ.40లు నిలకడగానే ఉంది. ములక్కాయ రూ.5లు నుంచి రూ.10లు విక్రయిస్తున్నారు. కూరగాయల ధరల నియత్రించే యంత్రాంగం లేకపోవటం వలన వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతున్నారు.

తగ్గిన దిగుబడి.. పెరిగిన గిరాకీ

మే నెలలో టమాట అధికంగా దిగుబడి కావటం వలన టమాట రూ.15లు నుంచి రూ.20లు వరకు ఉంది. టమాటకు ధరలేక పోవటంతో వేసవిలో పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో జూన్ నెలలో టమాట సరఫరా లేక పోవటం, కొద్దిపాటి వేసిన పంటకు ధర పెరిగింది. దీనివల్ల ఒకే సారి రూ.20 లు నుంచి రూ.100లుకు పెరిగింది.

చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి సరఫరా..

దీంతో రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి ఇక్కడకు టమాట సరఫరా అవ్వుతుంది. అందువల్లనే టమాటకు ఇంత డిమాండ్ పెరిగింది.

ధరలు భరించలేక పోతున్నాం..



అన్నిరకాల నిత్యావసర వస్తువులతో పాటు, కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. అంత ధర పెట్టి కొనలేక పోతున్నాం. పేదలు జీవనం సాగించే పరిస్థితి లేదు. అన్నిరకాల వస్తువుల ధరలు పెరగటంతో ఇబ్బంది పడుతున్నాం.

– జహెరాబీ, గృహిణి, కల్లూరు

కూరగాయలు సాగు తగ్గటంతోనే..



గత మూడు నెలలుగా కూరగాయల సాగు తగ్గింది. దీనివల్ల రేట్లు పెరిగాయి. కొన్ని రకాల కూరగాయల ధరలు పేదలకు అందుబాటులో లేవు. సుదూర ప్రాంతాల నుంచి, ఇతర జిల్లాల నుంచి కూరగాయలు తెప్పిస్తున్నాం.

– గౌస్, కూరగాయల వ్యాపారి, కల్లూరు

సేవలను మరింత విస్తృత పరచాలి



నూతనక్లబ్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న లయన్స్‌క్లబ్ పెద్దలు

వైరా: లయన్స్‌క్లబ్ సేవలను గ్రామ గ్రామానికి విస్తృత పరచాలని లయన్స్‌క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ తీగల మోహన్‌రావు అన్నారు. వైరాలోని మిట్టపల్లి గార్డెన్స్‌లో లయన్స్‌క్లబ్, గ్రేటర్ విజన్ క్లబ్ నూతన కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వీడీజీ-1 వై.ప్రభాకర్‌రెడ్డి, వీడీజీ-2 నంబూరి మధులు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా తీగల మోహన్‌రావు మాట్లాడుతూ.. క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా పెనగొండ ఉపేందర్‌రావు, కార్యదర్శిగా అబ్బూరి రమేష్, కోశాధికారిగా చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలిగా ఉంద్రు వరలక్ష్మి, కార్యదర్శిగా కొరకొప్పుల దివ్య, కోశాధికారిగా లగడపాటి లక్ష్మీ రాజ్యం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్‌లు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, మిట్టపల్లి సత్యంబాబు, సుబ్బారావు, కృష్ణమూర్తి, వాసు, కృష్ణమూర్తి, కాటంరాజు, కోటయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంగిపోతున్న దుద్దెపూడి రహదారి



దుద్దెపూడిలో ప్రమాదకరంగా ఉన్న రహదారి

వేంసూరు: మండలంలోని దుద్దెపూడి గ్రామంలోని రహదారిపై నుంచి నిత్యం ఓవర్‌లోడ్‌తో ఉన్న కంకరు లారీలు అధిక సంఖ్యలో తిరుగుతుండడంతో కోట్ల రూపాయిలతో నిర్మించిన రోడ్డు పాడైపోతుంది. ఈ క్రమంలో గ్రామంలో పలు చోట్ల రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనాలను నియంత్రించడంతో.. దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గురు పౌర్ణమి వేడుకలకు సాయి ఆలయాలు సిద్ధం



ఎర్రుపాలెంలో వేడుకలకు సిద్ధమైన సాయినాథుడి ఆలయం

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్ల పాడు, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయిబాబా ఆలయాలను ఈ నెల 3న గురు పౌర్ణమి వేడుకలకు ఆలయ కమిటీలు సిద్ధం చేశాయి. మండల కేంద్రంలోని సాయి ఆలయంలో భక్తులకు అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. గురు పౌర్ణమి వేడుకలకు భక్తులు హాజరై శ్రీసాయి ఆశీర్వచనం తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తాం..

వేంసూరు: ఎవరైనా ఖమ్మంలో నిర్వహిస్తున్న జనగర్జన సభకు వెళ్తే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రద్దు చేస్తానని సభకు ఎవరు వెళ్లొద్దని వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన సర్పంచ్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సభకు వెళ్లడం మా ఇష్టం.. వద్దు అని చెప్పడానికి మీరెవ్వరు అని గ్రామస్తులు తిరుగుబాటు చేయడంతో అక్కడ నుంచి వెళ్లిన వీడియోలు వైరల్‌గా మారాయి.

ప్రతీ వీధికి సీసీరోడ్డు..



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లిటౌన్: పట్టణంలో మట్టిరోడ్లు లేకుండా ప్రతీ వీధికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో సీసీరోడ్లు వేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. పట్టణంలోని కల్పతరురోడ్‌లో ఆదివారం జరిగిన వార్డు ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా సోమవారం నుంచి కొత్తరేషన్ కార్డులకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమౌతుందని తెలిపారు. వార్డుల్లో ఏ సమస్యలున్నా తక్షణం పరిష్కరించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తూరు ఉమా, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, చల్లగుండ్ల కృష్ణయ్య, మరికంటి శ్రీనివాసరావు, మేకల నర్సింహారావు, చింతల సత్యనారాయణ, మారేశ్వరరావు పాల్గొన్నారు.

బోనకల్‌లో ఉచిత వైద్య శిబిరం



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

బోనకల్: మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్‌లో ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ యశ్వంత్‌కుమార్ పలువురు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రోగులు తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు ఉచితంగా మందులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ మాట్లాడుతూ.. క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఏలూరి పూర్ణచంద్, ఏనుగు సుమన్ బాబు, క్యాంపు సహాయకులు యంగల గిరి, పండగ గోపి, ఇవాంజిలిన్, జ్యోతి తదితరులు ఉన్నారు.

జీఓ 58 దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

సత్తుపల్లిటౌన్: మున్సిపాల్టీలోని ఎన్టీఆర్‌నగర్ కాలనీలో జీఓ నంబర్ 58 కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ ఆదివారం పరిశీలించారు. డివిజన్‌లో 3825 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. గతంలో ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులకు పట్టాలు పంపిణీ చేశామని, మళ్లీ పదిరోజుల్లో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ ఎస్‌కే చాంద్‌పాషా, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రకృతి అందాలు.. కలువ పూలు

కనువిందుగా కలువ పూల అందాలు.. నీటిలో తేలియాడుతున్నట్లుగా పచ్చనిచెట్లతో ప్రకృతి పరవసించినట్లుగా శోభితమైన ఈ చిత్రం వేంసూరు మండలం దుద్దెపూడిలోని మంచి నీటి చెరువు వద్ద కనిపించింది. ఈ దృశ్యాన్ని 'సాక్షి'క్లిక్‌మనిపించింది. - సత్తుపల్లి



చుట్టూ పచ్చని చెట్లతో దుద్దెపూడిలోని మంచినీటి చెరువు





మంచినీటి చెరువులో విరబూసిన కలువపూలు

జనగర్జన సభకు గర్జించిన జనం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన జనగర్జన మహాసభకు వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు ఆటోలు, లారీలు తదితర వాహనాల్లో వేలాదిగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బాణాసంచా పేలుస్తూ, కొలాట నృత్యాలతో ర్యాలీగా వెళ్లారు. ముందుగా జనగర్జన సభకు అడ్డుకునేందుకు పలు చోట్ల మధ్యాహ్నం 2 గంటల వరకు బారికేట్లు పెట్టి చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని తొలగించారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు.

- సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: సభకు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



వైరా: జనగర్జన సభకు వెళ్తున్న పొంగులేటి అభిమానులు



సత్తుపల్లి: సభకు వెళ్తున్న డాక్టర్ మట్టా దయానంద్, నాయకులు



వైరా: సభకు వెళ్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు



చింతకాని మండలం నుంచి..



మధిర: దేశినేనిపాలెం నుంచి సభకు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఎర్రుపాలెంలో..



కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు



తల్లాడ: రామచంద్రాపురం గ్రామం నుంచి తరలి వెళ్తున్న కార్యకర్తలు



కల్లూరు: సైకిళ్ల ర్యాలీతో వెళ్తున్న అభిమానులు


వాహనాలను అడ్డుకున్న పోలీసులు



కొణిజర్లలో నిలిచిపోయిన వాహనాలు

కొణిజర్ల: కొణిజర్లలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ఉదయం కొద్దిసేపు వాహనాలను నిలిపి వాకబు చేశారు. ఆటోలలో నలుగురికి మించి ఎక్కువగా ఉంటే దింపి వేశారు. అన్ని రకాల వాహనాలను నిలిపి తనిఖీలు చేశారు. వైరా ఎస్సై మేడా ప్రసాద్ నేతృత్వంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైరా సీఐ సురేష్ బ్యారికేడ్లు తీసివేయించారు. అక్కడ వేసిన చెక్ పోస్టు టెంట్‌ను సైతం తొలగించారు. ఈ క్రమంలో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది.

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం మేడిశెట్టి వారిపాలెం వద్ద పోలీసులు ఆదివారం చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. వాహనాలను నిలిపివేసి తనిఖీలు నిర్వహించారు. అనంతరం పోలీసు అధికారుల ఆదేశాల మేరకు వాహనాలను వదిలేశారు.



సత్తుపల్లిరూరల్: మేడిశెట్టివారిపాలెం వద్ద కారును తనిఖీ చేస్తున్న పోలీసులు